

# కాటేసిన కాలసర్పం

"సుభాషిణి"

రైలుబండి విజృంభంగా...నిస్పృహతో నా గమ్య స్థానం వచ్చేసిందన్నట్లు కీచుమంటు ఆగిపోయింది పేషెంట్ గుండెలా.

ఆకాశాన దట్టమయిన మేఘాలు క్రమ్ముకొన్నాయ్ ..వర్షం తొందరై తొమ్మిదిపాళ్లు రావచ్చు.. పెనుగాలులు వీస్తున్నాయ్.

అది పల్లెటూరు స్టేషన్. జనసంచారం పలుచగా వుంది...రైల్వే స్టేషన్‌మాష్టర్ కాబోలు ఆవలించుకొంటూ బయటకు వచ్చాడు. చేతిలో రెండు రకాల జండాలతో...

కాంత ప్లాట్‌ఫారం మీదవున్నా కండ్లుమాత్రం స్టేషన్ అంతా వెదకుతున్నాయ్ ఒక చేత్తో రెండు మూడు వారాల క్రితమే భూమ్మీద పడ్డ పసికందు .. ఆ రెండో చేత్తో రెండు సంచులు ..

పసికందు కెవ్వుమంది...

దానికి ఆకలయి వుంటుంది...ప్రయాణంలో పాలు పట్టడం మరచి పోయాను...స్థలం కోసం తేరి పార జూసింది. దానిని స్టేషన్ అని అనడం కన్నా గంట ఉన్న పెంకుటిల్లు అనవచ్చు...అంతే సహజంగా వుంటుంది....దాని ప్రక్కన రేకుషెడ్. అది బహుశా వెయిటింగ్‌రూం కావొచ్చు...

ముందు ఒక రాతి బెంచి.. దానిమీద పెన్ను లేకుండా నిద్రపోతున్న లైసెన్స్ కూలి...

'పాపకు పాలు పట్టడానికి ఆ రేకుల షెడ్ చాలు...రెండు సంచుల్తో షెడ్ మూలకు వెళ్ళింది.

'పాప" తను అనురాగానికి, తన ఊహలకు తన ఆశలకు దైవం కల్పించిన ఒక రూపం...

ప్లాస్టిక్ సంచిలో తన "మూర్తి' కోసం... ప్రేమతో తెచ్చిన కజ్జికాయలు, జంతికలున్నాయ్.

అవును మూర్తి ఇంకా రాలేదేం స్టేషన్‌కు.. దూరంగా కీచురాళ్ళ శబ్దం...మనస్సులో ఏదో ఆరాటం.. కీడును శంకిస్తున్న ఊహలు...ప్చ్! అలాటి ఊహలకు తావివ్వకూడదు...మూడ్రోజుల క్రితం తాను రాసిన ఉత్తరం ..

అదీ అందక పోతే బయల్దేరేముందు తనుఇచ్చిన టెలిగ్రాం.. ప్చ్! రెండూ అంది ఉండవు...

అందితే రెక్కలు కట్టుకొని వ్రాలేవారు...

అవును రాకుండా ఎలావుంటారు...

అసలు టెలిగ్రాం ఇస్తున్నప్పుడే గుమస్తా అనుకుంటా వాతావరణం బావో లేదు...బహుశా అందక పోవచ్చు అని సర్ది చెప్పుకొంది కాంత.

క్రొత్త వాతావరణం...

క్రొత్త ఊరు...

తను ఎక్కడికిపోవాలి...

చల్లగాలి వీచింది...తువ్వాలు పాపకు ఆ గాలి తగలకుండా చుట్టింది...

మనస్సు ఏదో శంకించింది...

వారికి వంట్లో బావుందోలేదో...

ఛ! ఇదేం ఆలోచనలవి తనకు స్ఫురణకు రాగానే తనమీద తనకే కోపం వచ్చింది.

తుంపర్లు పడుతున్నాయ్...

తను తడ్చినా తనపాప తడవకూడదు...

ఆకలితో వుంది కాబోలు పాప బోసినోటితో ఆత్రుతగా పాలు త్రాగుతూంది.

'భగవాన్ ఈపసికందుకు దివ్యమయినభవిషత్ అనుగ్రహించు మనస్సులో ఎన్నోసార్లు దేవుణ్ణి

ప్రాధేయపడింది...

ఏదో లోకంలో వున్నట్లు...నూతన అనుభూతి ఆవరించింది.

'ఇక వస్తాను గుడ్‌బై' అంటూ అరచుకొంటూ గర్జిస్తూ వెళ్ళిపోయింది రైలుబండి గుప్పుగుప్పుమని పొగ వదల్తూ...

రైలు పట్టాలవెంబడి పరిగెత్తుతున్న రైలు బండిని చూస్తూ గతంలోకి చొచ్చుకుపోయాయ్ చురకత్తిలా ఆలోచనలు.

'తల్లి..'' ఊహలోనికి వచ్చిన తరువాత తెల్సింది తనకు ఆమె ఎలా వుంటుందో గదా అని...తను తల్లిప్రేమకు నోచుకోలేని అభాగిని అని.. పురిటిలోనే ఆ మాతృమూర్తి ఆయుష్య పంచుకు పుట్టిన దయ్యాన్నని..... ఆ మాటే అందరూ నన్ను చూసి శాపనార్థాలతో దుమ్మెత్తి పోస్తుంటే అనుకొనేదాన్ని. ఎందుకబ్బా వీళ్ళంత నామీద విరచుకు పడ్తున్నారని...

"నాన్న" దైవస్వరూపుడు...అమ్మ అనే ప్రేమమూర్తి లేని లోటును నా ఊహల్లోనికే రానియ్య లేదు. నన్ను తిట్టే మాటలు అంటే అనేవాడు 'దాని చావుకూ దీని పుట్టుకకు ఏమిటే పొత్తు' అని...

అవును నిజమే! ఒకరిచావుకు ఎవరు బాధ్యులు

కాని నన్నుచూస్తే అందరూ అసహ్యించుకొనే వాళ్ళు... ఆదరించి ఒక్కనాడయినా హృదయం విప్పి మాట్లాడేవారుకారు.

మా మహాలక్ష్మమ్మత్తయ్య చేతులు విరచు కొంటూ మూతి అష్టవంకరలు త్రిప్పుతూ అంటుం డేది 'అది తల్లి గండాన పుట్టిందిరా, రాక్షసి, దాని నోట కని తాండవిస్తుం" దని.

ఆత్మీయుల ఆదరణ, ఆప్యాయత నోచుకోక పోగా సూటిపోటి.ములుకుల్లాటిమాటల్తో హృదయం ఎగిలిపోయేది ...

ఎస్. ఎస్. ఎల్. సి వరకు చదివిం తర్వాత చదువులెందుకు వూళ్ళేలా అని మాన్పించారు ... నాన్నగారు నన్నొకింటిదాన్ని చేయాలని ఎన్నో కలలు కన్నారు. తెలిసిన ఊరూవాడ కాళ్ళరిగేలా తిరిగారు సంబంధాల కోసం ...

ఆఖరుకు ఉన్న ఒక్క యిల్లు తాకట్టు పెట్టి దూరపు బంధువుల కిచ్చి వైభవంగా పెండ్లి జరి పించారు ...

కాని ఫలితం ...

విధి క్రూరంగుటోకులా నవ్వింది ... "పోవే నీకూ సుఖం ఎందు" కని ...

కాలం కాటేసింది ...

కాలం వేళంగా నవ్వింది ... సుఖం అంద రికి ఉంటే మరి కష్టాల సంగతేమిటి? అని.

నీవు పుట్టిందే కష్టాలకు ప్రతిరూపం ... దారి ద్ర్యానికి రిప్రజెంటేటివ్' అని...అందుకే...


నెల తిరక్కముసుపే తలటోది అయింది...

రెండు జీవితాలను మ్రింగిన పిశాచిని...మరో క్రొత్త బిరుదులాంటి శాపనార్థము...

"పుట్టగానే మీ అమ్మను...యిప్పుడు నా కొడు కును ..యింకా ఎంతమందిని బలిగొంటావమ్మా మహంకాళీ!" అత్తగారు శోకదేవతలా విలవిల్లా

---

## పాతఅచ్చులో కొత్తకథ




## రుష్యమూకం

బందరు మిఠాయి చాలాప్రసిద్ధి. ఆ ఊళ్ళో 'బందరు మిఠాయి బ్రాంచి' వుంది, దానిపేరు 'నవరుచి షాపు' ఆ ఊళ్ళో 'బందరు మిఠాయి అభిమానసంఘం' వుంది.

వాళ్ళు ఊళ్లో ప్రచారంచేస్తారు. మరో మిఠాయి కొనవద్దని తినవద్దని మరో మిఠాయి ఉంటే దానిమీద 'దుష్ప్రపగాండ కూడా చేస్తారు, అందులో విటమిన్లుండవని పైగా విషం ఉండవచ్చునని,

ఈ ప్రచార, దుష్ప్రచారాలద్వారా వాళ్ళే, స్వార్థప్రయోజనాల్ని ఆశించరు, ఎప్పుడైనా అవసరమైతే 'తమకు కావలసినంత కోటా తీసుకుంటారు. (దబ్బిచ్చే సుమండి)

ఇలా ఉండగా ఒకనాడు 'రసగుల్లాకి డిమాండు పెరిగి బందరు మిఠాయికి తగ్గింది దాంతో కొట్టువాడు బందరు మిఠాయిధర తగ్గించాడు. 'అభిమానసంఘం'వారు అడి గారు. 'ఏమిటీ అన్యాయం మా అభిమాన లడు ధరతగిస్తారా — వెంటనే పెంచుతారా లేకపోతే కొట్టు తగలపెట్టెయ్యమా' అని

కొట్టువాడుగజగజలాడాడు బెదిరింపులకి.

కొట్టువాడు గడగడలాడాడు ధరపెంచితే అసలమ్మడు కావన్న వ్యాపారభయానికి.

అదే అన్నాడు.

వాడన్నా అభిమానసంఘంవాళ్ళు' విన లేదు. బందరులో హెడ్డాఫీసు'కి ఉత్తరం రాశారు. మీ సరుకు అమ్ముతూ మోసం చేస్తున్నాడు. వెంటనే మరో కొట్టువాడికి ఇమ్మని. హెడ్డాఫీసువారు నవ్వుకున్నారు. ఆ కొట్టుకూడా మాదే. మేమే అలాతగ్గించి అమ్మమన్నాం' అని. అభిమాన సంఘం వారు వినలేదు. 'మీ ఇష్టమేనా' అని కొట్టు తగలెట్టేశారు,

(అభిమానసంఘాలకు అంకితం)

చుతూ...

పాలు పెట్టగానే యిల్లు కూల్చేరావే...

ఇంకా ఎందరో... ఎన్నెన్నో ..

అనకట్టల్లేని ప్రవాహంలా .. కన్నీరు...

'భగవాన్ ఏమిటి పరీక్ష ! ఎందుకీ పరీక్ష నాకు నన్ను ఇంతహింస చేస్తేకాని నీ మనసు కరుగదా ! నన్నెందుకో దక్షం చేశావో... హృదయంలేని మనుషులవద్ద దీనత్వంలా బ్రతికించడం ఎందుకు? 'కసాయివాడు కన్నేదు కాస్తూ తలవంచి ముందు నిల్చున్న పశువును ఏమాత్రం దాక్షిణ్యాలు లేకుండా చంపి... ఇహలోకంలో నుంచి దానికి సంపూర్ణ విముక్తిని దానికి అనుగ్రహిస్తున్నాడు. వానికి తెలియకుండానే హే భగవాన్ నేనేం పాపం చేశాను ... నాకు విముక్తి ఎప్పుడు? అసలు నీవు పాషాణం కంటె కఠినుడివి హృదయం లేనివాడివి .. మనిషిగా రక్త మాంసాలతో ఉన్నప్పుడు నీ కిలాటివి సంభవిస్తే కాని నీకు నా హృదయాంతరాళ్లోని బాధ తీరదు భగవాన్... తెలీదు.

పోనీలే. ఎండిపోయిన ప్రూనువంటి నేను .. చిన్నప్పటినుండి ఆదరణ, ఆప్యాయత తెలీని నాకు.. దీనికి సమంజసమే ... కాని భగవాన్ అన్నెం పున్నెం ఎరుగని అమాయకుల జీవితాలతో ఆటలాడకు... ఇలాటి పరీక్ష ... ఏ జన్మలో నైనా... ఎటువంటి అగర్భశత్రువుకయినా వద్దు... వద్దు భగవాన్..."

ఇలా... ఆ రోజు తనకు స్పృహలేదు .. ఆరోవిప్లాంటనే కన్ను చెమర్చాయి ... కనుకొలకుల్లోంచి అప్రయత్నంగా ఉబికాయి ..

అప్పుడు... నా మీద నాకే జాలి వేసింది . కాదు... అసహ్యం వేసింది ....

ఫలితం... ప్రొద్దుట్నుంచి పొద్దుపోయి మొదలు సాయంత్రంవరకు ... చాకిరీచేయించడం... పస్తులు... దెబ్బలు.. తిట్లు...

అవి నాకలవాటయిపోయినా కాని నేనుండే ఉన్న అప్పిరావటం లేదట అని ... పిక్తి ఎదురు చూడని ..

అవమానం .. నలుగురూ చూస్తుండగానే ఉమ్మి వేసి మెడపెట్టి గెంటివేయడం... కన్నీరే కరవయి పోయిన నాకు కన్నీరేం వస్తుంది ..?

జీవితం గురించి విరక్తి .... అసహ్యం... అందుకని నేను జీవించకూడదు... చనిపోవాలి .. ఎవరికీ హాయి .. దూకాను ..

కానీ మృత్యువుకి నామీద దయ రాలేదుకాబోలు చనిపోయా ననుకొన్న నేను కళ్లు తెరవగానే ఎదురుగా గుడిలో సీరు క్రమిం ఉన్న నాన్న...

'ఎంతపని చేశావు కాంతా ! నీ కష్టంగా వుందని... ఒక్క ఉత్తరం మ్రాస్తే వచ్చి తీసుకొని వాలేవాడ్ని తల్లీ ..'

దుఃఖంలో నాన్న మాట పెకలిపోయినట్లుంది పెండ్లి అయిన తరువాత నాను పరాయిదాన్నని.

నాకే నవ్వు వచ్చింది ... ఆశ్చర్యంలో చూస్తూ న్నాను...

నాన్నా నేను చనిపోలేదా' దీనంగా అన్నాను.

'లేదమ్మా లేదు నాకోసం బ్రతికావమ్మా... నీ నాన్నకోసం బ్రతికావమ్మా ... ఉత్సాహంతో ఏమిటో చెప్తున్నారు నాన్న. కాని నాకవేం తల కెక్కడంలేదు... ఆలోచించడానికి నాకేముందింక.

వేయింటవన్ను కష్టపడి తాకట్టు పడి కష్టేవాడు నాన్న. "చదివించు నాన్నా. నే నుద్యోగం చేసి అప్పుతీరుస్తాను" అని అందామన్నా నోరు పెగలేది కాదు...

నా గురించి దిగులు... విశ్రాంతిలేమి నాన్నగారి ఆరోగ్యంమీద దెబ్బతీశాయి .

ఫలితం గుండెలు పిండే క్షయరోగం...

మచ్చుకయినా మందుకు నోచుకోలేక రోగంతో దగ్గు తియ్యగుతూ... రక్తం కక్కుతూంటే చూడ లేక మూలిగేవాన్ని నేను .. జీవచ్ఛవంలా బ్రతుకుతూ...

హృదయంలేని పైవానికికూడా కంట్లు చెమర్చే పరిస్థితులు...

దయుండికూడా తప్పించుకు తిరిగే బంధువులు.. ఆప్యాయత .ఆదరణలు చూపలేని స్నేహితులు ..

ఓ మనిషి .. కాదు దేవుడు ! ప్రక్కఇంట్లో వున్న రమణమూర్తి వేస్తాను.

అభ్యుదయోన్నత భావాలిమిడియున్న యువకుడు .... ఎదిగిన సంస్కృతిని తీర్చి దిద్దడానికి కంకణం కట్టుకొన్న వ్యక్తి...

లోకం గొడ్డుపోలేదు మంచి' "ధర్మం" చచ్చి పోలేదు అని చెప్పటానికి ప్రతిరూపం మూర్తి వేస్తాను...

దానూ హృదయం వుంది. ఎదుటివాడి కష్టాలో పాలు పంచుకొనే స్నేహత వుంది అని నాకు వక్కాణించే మనిషి

నాన్నకోసం విలపిస్తున్న నాకు తోడుగా రేయిం బవళ్ళు అనవృత్తి మాకుగాని సేవ చేశారు.

విలపిస్తున్న నన్నూరడిస్తూ చెప్పిన వాక్యాలు నా చెవుల్లో మారోగుతున్నాయి ..

కాంతా : ఒక్కటి మాత్రం గుర్తుంచుకో. ఎండిన ప్రూను మళ్ళీ చిగురిస్తుంది ' ఇప్పుడు మనం నిందించే కష్టాలిస్థానంలోనే సుఖం చోటు చేసుకొంటుంది.'

మీ నాన్నగారి బాధ్యత నా కొదిలేయ్. నీవు ఏ బాధ లేకుండా విశ్రాంతిగా వుండు. నే నెందుకు చెపుతున్నానంటే సగం ఆయన ఆరోగ్యం దెబ్బ తినడానికి చితికిపోయిన నీ జీవితం కారణంకదూ. ఏదో చెప్పలేని విషయం చెప్తున్నట్లుగా. చెప్తా అన్నారు. నీవు సంతోషంతో వుంటేకాని నీ నాన్నలో ఆరోగ్యం చిగురించదు. నీవు నవ్వు : ఇతరులను నవ్వించు నాగతేం కాను అని వాపోవడం బుద్దిమంతులకు తగదు. కాని ఒక్కటి మాత్రం గుర్తుంచుకో. గాయపేసిన వాడు వీడు పోడుక మానడు దెబ్బిందా.'

ఆ మాటల్లోని ఆప్యాయత నన్ను మళ్ళీ ఒక మనిషిగా చేశాయి ఏదో క్రొత్తఆశ చిగురించింది.


'పరిసరాలు ప్రవర్తనల మీద ముఖ్యంగా ఆధారపడి ఉంటాయ్' అన్నమాట అక్షరాల నిజం.

మంచి మనసుతో మాలో ఒకరిగా ఉండిపోయిన మా మూర్తిగారి మీదకూడా వదంతులు వ్యాపించడం మొదలుపెట్టాయ్

సంఘంలో చెడు అభిప్రాయం అనేది ఒకటి పుట్టే చాలు. పవిత్రమయిన మనుషులను మనసులను కూడా ఛేదిస్తూ అనేక అపవిత్రమయిన వదంతులు రేడియో తరంగాలకంటే త్వరలో వ్యాపిస్తాయి.

మునిబాడి వంకెట్టుకొని నంగనాచుల్లా వాడూ అదీ ఎలా కులుకుతున్నారో చూడండోయ్' బుగ్గలు నొక్కుకొని బావిదగ్గర ప్రసారంచేసే పెదవులు.

దేవుడులాటి మూర్తిగారిమీద ఈమాటలు... విన లేక పోయాను.. లోకులు కాకుల్లా హృదయంలో ములుకులాటి మాటల్తో గాయపరచడంతప్పు. అంధత్వంలో హృదయాలను అర్థంచేసుకొనే శక్తి



ఎక్కడిది? ఒకనాటి దుష్మంత్రి పోసే పెనవుల్లోనే రేపు రై' అంటారు...

"అగ్నిలో కలిసి ఇనుము సమ్మెట దెబ్బలు తింటుంది' నిజ జీవితంలో జరిగే విషయాలను అవగాహన చేసుకొని కవి ఎంత చక్కగా వర్ణించాడు. నగ్న సత్యాన్ని.

పవిత్రమైన మూర్తిగారిమీద ఈ అభాండాలు..

నాకు చాలా బాధ వేసింది. నామూలాన ఆ మహానుభావుడు బాధ పడటం ఇష్టంలేదు. నా నిర్ణయం చెప్పేను. "మూర్తిగారు యీ వదంతులు మిమ్మల్ని ఎంతో బాధిస్తున్నాయ్ కనుక మీరు ఇదువరకు ఇక్కడకు రావడం మానేయండి."

నామాటలు విని మూర్తిగారు విస్తుపోయారు. "ఒకళ్ళు ఏదో అంటున్నారని మనం భయపడి వారికి వాళ్ళలా వుండేకంటే ధైర్యంతో ఎదురునిల్చి వారికో పాఠం నేర్పాలి" అని చెప్పారు.

ఆయనలోని వ్యక్తిత్వానికి యిది బంగారు మెరుపు.

భగవంతుడు ... కాని కరుణ చూపలేదు... కరుణామయుడు శుభాకరుడు అంటామే ఆ దేవుడు కరుణ లేనివాడు—మూర్తిగారికి నన్నప్పగించిన వేళ . రక్తం కక్కి ... కన్నుమూసిన నాన్న ఇక లేవలేదు...నాలో నెనవి విరిగాయి...ప్రాణం పోయి పది నిమిషాలయిందని.

తొంగ కాలుకే దెబ్బ తగిలినట్లనిపించింది.' భగవాన్ నిండు వచ్చిన నన్ను ఎందుకు బాధ పెట్టావ్.

అంత్యక్రియలన్నీ శాస్త్రోక్తంగా జరిగాయ్.

కాని నేను ఒంటరిని . ప్రపంచంలో దగాపడిన స్త్రీని...కన్నీళ్ళు లేవు ... ఇంకి పోయాయ్ ... అన్ని విషయాలు మూర్తిగారు చూస్తున్నారు.

కాని ఇంకిపోయిన కళ్ళలో ఆనందభాష్పాలు వెల్లువెత్తాయన్నది అనుకోని విషయం...

నాన్నగారు పోయిన నెలకు మూర్తి అకస్మాత్తుగా ఒక రోజు వచ్చారు.

"ఎంతో కాలంనుండి నీతో మాట్లాడా లనుకుంటున్నాను. నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. నీవు వాటికి సమాధానాలు పెదవులతో కాక హృదయంతో చూస్తాను. నా మీద నీ కున్న అభిప్రాయం' నా కేమిచెప్పాలో తోచలేదు .. సదభిప్రాయం అనిర్వాచ్యం అన్నాను.

నీ జీవితంలో క్రొత్తచిగుళ్ళు పేర్పరచాలని నా ఊహ. నీ సమాధానం '

తత్తరపడిపోయాను. కాని పరిచయంవల్ల సంబాళించుకొని అన్నాను అలా చేయాలనుకోవడంలో మీ ఉద్దేశం?" అని ఆయన ముఖంలో పరీక్షగా చూస్తూ కష్టాల్లోవున్న నీకు ఫలాను అందించడం అని నీవనుకుంటే పొరపాటు. నా జీవిత భాగస్వామిని ఎన్నుకోవడంలో నాకెంత హక్కుందో నా భాగస్వామికికూడా అంత హక్కుందని చెప్పడానికి.

"మీరు...' నా మాటలు పూర్తికాకమునుపే అన్నారాయన. "నా ఆశయం ఒకటి నెరవేరింది. వితంతు వివాహాలమీద లెక్చర్లిచ్చే ఉపన్యాసకులు వట్టిఉపన్యాసకులనెనుకాడక ముందంజ వేసినవాడే నిజమయిన వ్యక్తి. మీ తండ్రి నాకు అప్పగించిన నిన్ను కాపాడే బాధ్యత హస్తగా తీసుకొందామని' నా హృదయంతో ఆ మాటలకు కన్ను చెమర్చాయ్.

'నేను మీకు తగను.' మూడు పువ్వులు ఆరు కాయలుగా పండబోతోందాల్సిన మీ పవిత్ర జీవితాన్ని ఒక ఆశయం కొరకు త్యాగించకండి. నే నంటె నష్ట జాతకురాల్ని. భూమిమీద పడటంతోటే తల్లిని పోగొట్టుకొన్న పాపిష్టిదాన్ని. కట్టుకొన్న భర్తను ఆయువు ఎవరో తెలుసుకోకుండానే పొట్టన పెట్టుకొన్న మూర్ఖురాల్ని

"ఒకళ్ళజాతకానికి పెనుసంబంధంలేదు కాంతా భూమియుద అన్ని అశాశ్వతాలు కొందరు బాల్య ప్రాయంలో, కొందరు యువప్రాయంలో, కొందరు వృద్ధాప్యంలో పోవలసినవారే. పిచ్చి ఆలోచనలతో నీవు మరింత పిచ్చిదానివి కాకు. నీ అభిప్రాయం చెప్పేవు. ఇవాళ కాదు రేపు అయినా.. కాదు నెలతరువాతయినా నీఅభిప్రాయం చెప్పేయ్"

కనుల్లో నీరునిలవడానికి స్థానం చాలేదుకాబోలు బొటబొట అప్రయత్నంగా రాలిపోయాయ్ ఏమి చేయడానికి తోచలేదు. హృదయం ఉప్పొంగుతు ఉంది.

---

## అక్క పరిణామం

ఆత్మను హత్తులు లేవు దాని నవ
నవాన్వేషణపరిణామాలు ఎప్పటికప్పుడు
విప్లవాత్మకంగా మారుతుంటాయి.

—శరత్ చంద్రుడు

---

మూర్తిగారే మళ్ళీఅన్నారు నీ జీవితాన్ని నీవు నిర్ణయించుకొనే శక్తి స్తోమత ఉన్నాయి నీకు ఒకళ్ళ అభిప్రాయంతో నీకనవసరం. నీకు ఆలోచించే శక్తి వుంది ..దాన్ని ఉపయోగించుకో వస్తా అని వెనుకకు తిరుగబోయిన మూర్తిగారిని ఉద్దేశించి ఏమండీ అన్నాను ఎందుకు పిలిచానో నాకే తెలియదు కాని ఏదో అవ్యక్తానుభూతి మనస్సులో.

నిశ్చయం చేసుకొన్నారనుకొంటాను. నన్ను మొఖంలోకే చూస్తూ అడుగుతున్నారా ' అన్నాడు సాలోచనగా.

వారే' రిప్పుమంటు ఎరుపెక్కిపోయాను...

లోకం "గుస్సా" మని బుసలు కొట్టుకొన్నా 'అవ్వా అవ్వా' అని నోళ్ళు నొక్కుకున్నా రిజిస్ట్రార్ ఆఫీసులో మా వివాహం జరిగింది నిరాడంబరంగా. ఆనందంగా మా జీవితం గడిచింది ఐదు సంవత్సరాలు. బి. ఏ. ప్రైవేటుగా కట్టించారు. ఎన్నో తెలియని విషయాల గురించి చెప్ప ప్రోత్సహించేరు.

నెలలు నిండాయి ..

ఒకరోజు..ఆరోజు మీరు తండ్రికాబోతున్నారంటోయ్ అని అనగానే మూర్తిగారిలో సంతోషం అవధులు దాటిపోయింది. పట్టలేని సంతోషంతో తన స్నేహ బృందానికి ఈ వార్త చాటించారు.

నన్ను అమాయకంగా ప్రశ్నించేవారు నాన్న నిస్తావా, బాబునిస్తావా అని.

'పోదురూ మీ బడాయ్' అని సిగ్గుతో కుంచుకు పోయేదాన్ని. కాని. విస్తృతమైన ప్రభుత్వ ఉద్యోగం కాబట్టి మూర్తిగారిని ఓ మారుమూల పల్లెలో వేశారు. వెళ్తూ చెప్పిన మాటలు గుర్తున్నాయ్ నాకు. తను వచ్చేవరకు చాలా పెద్దవారని అక్కడ వైద్య సౌకర్యాలుండవు. కష్టం కనుక ఇక్కడనే ఉండి కాన్పయిన తర్వాత వద్దువని. ప్రైవేట్ డాక్టర్ చెప్పినా మెవ్వుండే ఆమె ఆస్పిటల్లో జాయిన్ చేయించి వదిలిపెట్టి చాలా బాధలో వెళ్ళారు.

అంతకాలం కలిసివుండి ఒకర్నొకరు విడిపోవటం ఎంతో కష్టం అయి దుఃఖించారు తాను తల్లి కాబోతున్నాననే ఆశ తనను ఆరికట్టింది... నెలలునిండిపోయాయ్ . తనపేర్న ఉత్తరాలు వారానికి మూడు వస్తున్నాయ్ తాను బావున్నానని. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోమని డాక్టర్కు తను ఎం. ఓ. చేశానని ఫీజు'

భగవాన్ వారి ఆయురారోగ్యాలు కాపాడు అని మొక్కుకున్నాను.

విపరీతంగా వచ్చిపడ్డ వరదధారకు ఆలోచనల ప్రవాహానికి ఆనకట్ట కట్టేసింది.

చీకటి సూర్యోదయం జయించి విష్ణుమూర్తిగా ప్రవరించడానికి తాపత్రయం పడుతుంది ..చీకటికి భయపడ్డ పూర్ణ చంద్రుడు మేఘాల చాటునదాక్కున్నాడు.

నాకు నావీపెంటేమి తెలియదు అన్నట్లు నిశ్చింతగా పడుకొంది.

ఆలోచనల్లో మునిగిపోయిన తను పరిస్థితులను గమనించలేకపోయింది. చీర సంతా తడిసి ముద్దయింది పరుపులు తడుస్తున్నాయా లేదో ఒక్కసారి చూసుకుంది . ఇంకా ఇంకోసారి .. తను ప్రాణప్రదంగా భావించే వచ్చిన సంభ.. పొంగి పోయింది. దూరంగా కుక్క ఒకటి సందులో తలదూర్చి ఎంగిలాకులు తినడం చూసి మనస్సు చివుక్కుమంది...కాలిమీద ఏదోపురుగు కాబోలు కుట్టింది. అమ్మా అని మంచం కాలు విరిగింది ... ఎదురుగా గోడకి వంగి ఎగిరి కొట్టుకొంది. గాజు ఒక ముక్క ఎగిరి కుంకుమ పెట్టుకున్న నొసట దుద్దుకొంది. నొసట దిద్దిన తిలకం చెదిరిపోయింది.. బొట్టు కట్టి వుంచి..

ఈ పరిస్థితిలో వారు నన్ను చూస్తే ఎంత బాధ పడ్తారు . కాటుక చేతిలో మెల్లగా ఒద్దుతూ ఎంత కష్టపడ్డా తాళింపి కాంతా. విధవకాదు లక్ష్మిగా నిలిచేదాన్నని అని అనేవారు.

భయం పటంగా వ్యాపించింది.

ఇవాళను నిద్రాశక్తి లేదు. ఇంతే అనుకున్నాను నిస్పృహతో.

దూరంగా దగ్గుకుంటూ ఎవరో వస్తున్నాడు.

పోస్టుమాన్...వారివాళ్లే వున్నాడు. 'ఏమండీ ఇక్కడ' గొంతు వినుకొని అద్దా మనుకొన్న తనకి వెంటనే స్ఫురణ కొచ్చింది వారు కాకపోతే అని.

నిరాశలో కొంచెం మార్పొంది...

దగ్గరగా వచ్చింది ఆకారం...

ఎవరో అపరిచయ వ్యక్తి ..తనకులాగే ఎవరో వస్తే వారికోసం వచ్చి వుండాలి .

పటించాలి మీ పేరు కాంత అనుకుంటాను

కదండి.

కంఠంలో వినయం తడబాటు మేళవించి ఉన్నాయ్. బహుశా వారికి వంట్లో బావోలేక ఈయన్ని పంపించి వుండొచ్చు.

'అవునండి' అన్నాను సంకోచిస్తూ,

నా పేరు శ్రీధరరావు అంటారండి. నేను రమణ మూర్తి ప్రాణ స్నేహితులం ... ఆయనకాదు ఎవరో వారికి పరిచయమయిన వ్యక్తి...ఆయనను చూస్తుంటే ఆత్మబంధువులా అనిపించింది ..మరి వాడు రాలే దేమిటండీ...నేను పంపిన టెలిగ్రాం - మూడు రోజులక్రితంపంపిన ఉత్తరం అందలేదా!

అందాయండి! బయట బండి మాట్లాడివుంచాను సన్నటి పాప మీద తుంపరలు పడకుండా గొడుగు జాగ్రత్తగా పట్టుకొని నా మిగిలిన సంచిని చేత్తో పట్టుకొని కదిలారు...

ఒంటెద్దు బండిలో వస్తుంటే ఆయన వెనుక సైకిలుమీద వచ్చేవారు ... అలా మూడు మైళ్ల ఏకబిగిన వర్షంలో వచ్చి పెద్దప్రహరి పూలచెట్లున్న పెంకుటిల్లు ముందు ఆగింది ...

"రమా వచ్చేశారు" అని కేక వేసి. 'దిగండి, ఇది మనయిల్లే' అని చెప్పి, ఎంత వద్దన్నా బండి వానికి డబ్బులు యిచ్చి పంపించి వేశారు ...

రమాదేవి బయటకు వచ్చి, సాదరంగా పిలుచుకొనిపోయింది. ముందు స్నానంచేసి గుడ్డలుమార్చుకొని వచ్చేలోగా రమాదేవి పాపకు సాంబ్రాణీపొగ

డిజైన్



—"మధు" కావలి

పట్టింది.

'ఆ ఎందుకండీ మీకీ శ్రమ నే నున్నానుగా" అన్నాను.

"దీనికే శ్రమ ఏమిటమ్మా. దూర ప్రయాణం. చాలా అలసిపోయివుంటావు ... కొంచెం విశ్రాంతి తీసుకోమ్మా ... అంతలోకి అన్నం వార్చి ..."

"ఇప్పుడేవేం వద్దులెండి కాని .... వారిని ఏం వండి కాస్త."

నవ్వుతూ పలకరించిన రమాదేవి ముఖం పాలిపోయింది ... ఏదో తప్పుచేసిన దానిలా శ్రీధర్ వేపు చూడసాగింది ... శ్రీధర్ చూపులు మళ్ళించుకొన్నాడు ...

'చెప్పండి ప్లీజ్ వారెక్కడున్నారో చెప్పండి.' ఆదుర్దాగా నా నోట నుండి మాటలు వచ్చాయ్ ...

'మేం వచ్చామంటే రెక్కలు కట్టుకుని వాలతారు ... పాప పుట్టిందనిమాత్రం చెప్పకండేం! బాబు పుట్టాడో, పాప పుట్టిందో కొంచెం సస్పెన్స్‌లోపెట్టి ఏడిపించుదాం ..." నా ధోరణిలో నేనున్నాను...

చెల్లీ రమాదేవి బొంగురుపోయిన కంఠంతో వణుకుతు అంది...

ఏం అయిందండీ ఏమిటలా వణుకుతున్నారు అంతకుమించిన కంగారులో అన్నాను.

ఈ విషయం విని నీవు తట్టుకోలేవమ్మా... కన్నీళ్ళదికాయి. వెక్కిళ్ళతో ఆమె మాట్లాడలేకపోతుంది.. నాకేం అర్థం కావటంలేదు

చూడమ్మా.. దీనంగా అన్నాడు శ్రీధర్.

పూజామందిరం తలుపులు తెరుస్తు...

ఎదురుగా నవ్వుతూ ఆయన పటం...

పూల మాలలతో అలంకరింపబడి ఉన్న మూర్తి పటం ..

నాకు లోకం గిర్రున తిరిగినట్లనిపించింది...

నే నేమైపోతున్నానో నాకు తెలియడంలేదు... "ఆయన మనకిక లేరమ్మా" రమాదేవి అన్న మాట విన్నతరువాత స్పృహపోయింది...

నాకు స్పృహ వచ్చేటప్పటికి

ఎదురుగా దిగులుతో నుంచొని వున్న దంపతులు

ప్రక్కలో ప్రశాంతంగాపండుకొని వున్న 'పాప'

పాప'ను ఒక్కసారి చేతుల్తో తడిమాను చేతుల చల్లదనానికి మెళకువ వచ్చింది కాబోలు ఏడ్పు లంకించుకొంది . కన్నీళ్లదికిపోయాయ్... 'పాపా నాన్న మనల్ని వదిలి దిక్కులేని వాళ్ళనుచేసి వెళ్ళిపోయారమ్మా".. శోక దేవతలా విలపించాను...

శ్రీధర్‌గారు మీరయినా చెప్పండి నిజమేనా.

రమాదేవి బాధ పడుతూంది. అబద్దంచెప్పి నీ మనస్సు నొప్పించడం మా అభిమతం ఎన్నటికి కాదు కాంతా. నీగురించి...నిన్ను ఏపరిస్థితుల్లో తను పెండ్లి చేసుకున్నది...ఏపరిస్థితిలో తను నిన్ను వదలి వచ్చింది మాకు ప్రతిరోజు చెప్పేవారు. తనకి పాప పుట్టునని ... ఆమెపేరు కిరణ్మయి" అని పెట్టాలని వుందని చాల చెప్పేవారు ... తను నవ్వుతూ ఇతరులను నవ్వించే ప్రతిభాశాలి ఆయన. ...దైవం నీ జీవితంలో నిప్పును పోసింది కాంత...లేకపోతే మాతో ప్రొద్దస్తమానం మాటలు చెప్పి సాయంత్రం కలరావ్యాపించి తెల్లారికల్లా మనల్నందర్నివదలి వెళ్ళిపోవడం...ఇదిజరిగి నెల పదిహేనురోజులయింది...అప్పటికి నీవు ఆసత్రిలో ఉన్నావని పరిస్థితులన్నీ సవ్యంగా చెప్పి ఆ స్థితిలో తన వంశాంకురాన్ని కాపాడమని, ఈ విషయం కాంత' మామూలుమనిషిగా ఆరోగ్యంతో తిరిగివచ్చేవరకు గుండెలో దాచుకొనమని చెప్పిన మాటలు...అందుకనే నీపేరట ఉత్తరాలు 'శ్రీధర్' వ్రాయడం "మనీయార్డర్లు" పంపడం...

జీవితపు చివర్లో కూడా ఒకజీవితం రక్షించడం కోసం ఎంతగా కృషిచేసారు ఆయన. శ్రీధర్ బాధగా అన్నాడు.

మూగదాన్నయిపోయాను. ఆయన లేని బ్రతుకు బతికినా లాభం లేదు. నేను జీవించి వుండడం వ్యర్థం...తలను గుమ్మానికి బాదుకొన్నాను... కాంతా! కోపంతో పుర్జించాడు శ్రీధర్. అనుకోని పిలుపుకు తత్తరపోయి చూచాను.

క్షమించండి. కోపంలో తెలీక అలా...పంజాయిషీ యిస్తున్నట్లు అన్నాడు. చూడండి కాంతా దేవిగారు...మీకు చెప్పాల్సినంతటి వాణ్ణికాను కాని 'పాప'ను చూడండి ..తండ్రిలేని లోటు తీర్చడం చాల కష్టం కాంతగారు. కానీ గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు' తల్లికూడా లేని అభాగ్యురాలుగా మాత్రం చేయకండి. 'అనాధగా లోకానికి వదలకండి,' మాతృత్వానికి మించిన పెన్నిధి జీవితంలో ఏమి ఉండదు కాంతగారు! రేపు సలుగురిలో గొప్ప హోదా కల 'మనిషి గా బ్రతకాలంటే అది తల్లి నేర్పాల్సిన విద్య ... మీరు చదువుకొన్నారు. వివక్షణారాహిత్యంగా మాత్రం ఏ పని చేయకండి. చూడమ్మా జీవితం అంటే ఏమీ తెలీని పసికందు తను...ఆ ముఖంలో ప్రజ్వరిల్లుతున్న తేజస్సు చూడండి ... మమతలకు దూరమయిన మనిషిగామాత్రం పెంచవద్దు. తండ్రి అనే ఒకడున్నాడా అనేభావం ఆ పసిహృదయంలో రానీయకుండా పెంచి పెద్దచేసి తీర్చి దిద్దవలసింది మీరు కాని మీరే ఇలా బెంబేలుపడితే ఆ పసికందు జీవితం కొంచెం ఆలోచించండి

నేను చెప్పిన మాటలు మీరు ఒకసారి మననం చేసుకొని వెలగవలసిన జ్యోతిని తీర్చిదిద్దండి... మీరు, ఒప్పుకొంటే మీ భర్తగారి ఆఫీసులో ఉద్యోగం ఇవ్వడానికి కమిటీ సిద్ధం...

నాకేం తోచడంలేదు .. ... కన్నీరు యింకిపోయాయ్...గుండెల్లో మంట...ఆరని చిచ్చు... నేను బ్రతికి ప్రయోజనంలేదు...కాని బతకాలి... కాని మహావ్యక్తిని తను తయారుచేయాలి...

సరేనండీ ... తల ఊపాను, కండ్లవెంబడి ధారాప్రవాహాన్నడగించలేక కన్నీళ్లు బొట బొట రాలాయ్...

సంతోషంగా బయటకు వెళ్ళిపోయా రాయన బహుశా నేను వచ్చానని ఊళ్లో పెద్దలకు చెప్పడం కోసరం ఏమో...

పాప కెవ్వుమని ఏడ్చింది ... 'అమ్మా నేనున్నానే' అని కాబోలు.

చనుబాలు త్రాగిస్తూ అనుకొన్నాను. నీ కోసం నేను బ్రతుకుతానమ్మా...మళ్ళీ క్రొత్తగా బ్రతుకుతానమ్మా...జీవశ్చవంలా కాదు తల్లీ ... నిన్ను తీర్చిదిద్దే మాతృమూర్తిలా... ★